బీజేపీని బొంద పెట్టేందుకే.. బీఆర్‌ఎస్ ఆవిర్భావం

- తెలంగాణపై కేంద్రం సవతితల్లి ప్రేమ
- రూ. 3 వేల కోట్లతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధి
- ప్రతిపక్షాలు అడ్డుకున్నా త్వరలో అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- రూ. 658 కోట్లతో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం
- ఆటోనగర్ డంపింగ్‌యార్డ్ ప్రాంతంలో ఫ్లవర్ పార్కు
- ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: ఎల్‌బీనగర్ నియోజకవర్గాన్ని రూ. 3 వేల కోట్లతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ ఆత్మీయ సమ్మేళనం ఎంఈ రెడ్డి గార్డెన్స్‌లో పార్టీ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్‌గుప్తా, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి మాట్లాడుతూ... ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో రూ. 658 కోట్లతో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఇన్నర్ రింగ్ రోడ్డుల అభివృద్ధి చేపడుతూ ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టామని తెలిపారు. రోడ్డు మధ్యలో మొక్కలను నాటి పచ్చదనాన్ని అభివృద్ధి చేస్తూ నేత్రపర్వంగా రహదారులను తీర్చిదిద్దామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రధాన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దానన్నారు. కొన్ని సమస్యలున్నాయని వాటిని ప్రణాళికాబద్ధంగా నేరవేర్చే ప్రయత్నంలో ఉన్నానని తెలిపారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నానని, రాబోయే ఎన్నికల్లో ఎల్‌బీనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ స్థాయిలో బస్ టెర్మినల్

ఆటోనగర్‌లోని డీర్‌పార్కు వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో బస్ టెర్మినల్‌ను నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. బస్ టెర్మినల్‌ను అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు శతవిధాలా ప్రయత్నించాయని, అభివృద్ధిని అడ్డుకోవడం వారితరం కాలేదని అన్నారు. చివరకు విజయం బీఆర్‌ఎస్ పార్టీదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆటోనగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతంలో దొంగచాటుగా రసాయనాలు వదిలి కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేశారని, పటిష్టమైన ప్రణాళికలతో సమర్థవంతంగా రసాయనాల డంపింగ్‌ను అడ్డుకున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలో అతిసుందరమైన ఫ్లవర్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కామినేని ఫ్లైఓవర్ల కింద అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన ఆక్సిజన్ పార్కును త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దేశంలోనే మొట్టమొదటగా ఆక్సిజన్ పార్కు ఎల్‌బీనగర్‌లో ఏర్పాటు చేశామన్నారు.

- తెలంగాణ రాష్ట్రంపై ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమను చూపిస్తోందని సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులను రాజకీయ దురుద్దేశంతో అడ్డుకుంటోందని మండిపడ్డారు. పటిష్టమైన శాంతిభద్రలతో పాటు సమర్థమైన పాలన సీఎం కేసీఆర్ అందిస్తుండటంతో అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ నగరంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌లు ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుండటంతో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని స్పష్టం చేశారు.
- జాతీయ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న బీజేపీని బొందపెట్టేందుకే బీఆర్‌ఎస్ పార్టీ పుట్టిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- ఎల్‌బీనగర్ నియోజకవర్గం గతంలో ఎలా ఉన్నది... ప్రస్తుతం ఎలా ఉన్నదో ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు.
- సమావేశంలో పార్టీ నాయకులు పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్‌రెడ్డి, కొసనం ధనలక్ష్మి వెంకట్‌రెడ్డి, కేపీఎల్ గౌడ్, రుద్రయాదగిరి, సిద్దగోని జగదీష్‌గౌడ్, ఏలుకొండ రాంకోటి, ఏఆర్‌సీ రెడ్డి, ఇరిగి రమేష్, దుర్గారావు, నర్రి వెంకన్న, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తీర్చడమే సీఎం లక్ష్యం

మంత్రి సబితాఇంద్రారెడ్డి


మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

లింగోజిగూడ: గ్రామాల్లో గతంలో నీటి కోసం మహిళలు కిలోమీటర్ల మేర వెళ్లి రావాల్సి వచ్చేదని, వారి కష్టాలను తీర్చాలనే సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగు నీటి నల్లాలను ఇచ్చారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌వాసులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమ్మేళనాన్ని శనివారం రాత్రి పార్టీ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవిందొరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి ఎంత ఖర్చయినా ఫర్వాలేదు ప్రజలు కష్టాలు తీరుతాయంటే వెంటనే పరిష్కరించాలని సీఎం కేసీఆర్ తమతో చెబుతారని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలూ ఉండదరాని.. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే లక్ష్యంతో కేసీఆర్ ముందుకు సాగుతున్నారన్నారు. బీజేపీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికి అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్‌బీనగర్‌లో రిజిస్ట్రేషన్ సమస్య పరిష్కారానికి కేసీఆర్ తమ సహాయ సహకారాలు అందించారని, మరో పది రోజులలో ఫీజులు చెల్లించిన వారికి పట్టాలు అందజేస్తారని వారు ప్రకటించారు. సమావేశంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, నాయకులు మాధవరం నర్సింగ్‌రావు, అనిల్ చౌదరి, సుమర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అశ్వ వాహనంపై సీతారాముల ఊరేగింపు



చంచల్‌గూడ: కుర్మగూడ డివిజన్ ఉప్పరిగూడ రామాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం అర్ధరాత్రి అశ్వ వాహన రథోత్సవ ఊరేగింపు ఘనంగా జరిగింది. ఉప్పరిగూడలోని పురవీధుల్లో స్వామి వారిని ఊరేగించారు. స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి రథానికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. సీతారామ నామస్మరణలతో ఆ ప్రాంతం మార్మోగింది. శ్రీ రామభక్త సమాజం ఆధ్వర్యంలో భజన కొనసాగింది. ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా మాదన్నపేట పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

నిఖత్‌జరీన్‌కు విద్యార్థుల ఘన స్వాగతం


నిఖత్ జరీన్‌కు స్వాగతం పలుకుతున్న అక్షర స్కూల్ విద్యార్థులు

హస్తినాపురం: మహిళల వరల్డ్ బాక్సింగ్ చాంపియన్ నిఖత్‌జరీన్‌కు అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఎల్‌బీనగర్‌లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ సీఈవో అర్వపల్లి మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులు శంషాబాద్ విమానాశ్రయానికి తరలి వెళ్లి నిఖత్‌జరీన్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. వందలాది మంది విద్యార్థులు జాతీయ జెండాలతో నిఖత్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు.

పెద్దంబర్‌పేట్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నరసింహాచారి



రంగారెడ్డి కోర్టులు: పెద్దంబర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది కందుకూరి నరసింహా చారిని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా నరసింహాచారి మాట్లాడుతూ... ఉద్యమకారులను గుర్తించిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఈఆర్‌సీ చైర్మన్ శ్రీరంగారావు, గండ్ర మోహన్ రావు, కొంతం గోవర్ధన్‌రెడ్డి, జి.పి.రాజేశ్వర్ రావు, అడ్వకేట్ జర్నల్ బి.ఎస్.ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తా: లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: కాలనీల్లో నెలకొన్న ప్రతి సమస్యనూ పరిష్కరిస్తానని, ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం లచ్చిరెడ్డిని తన నివాసంలో కలిసి కాలనీ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి కిషన్, సభ్యులు ఈశ్వరయ్య, కిరణ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రజకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


నియామక పత్రాలను అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, పెద్దపూర బ్రహ్మయ్య

నాగోలు: రజకులు ఐక్యతతో సాగాలని.. రజకుల సంక్షేమం, అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. తెలంగాణ గాడ్దే రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాగోలు డివిజన్ సాయినగర్ కాలనీలో రజకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రజకుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. తెలంగాణ గాడ్దే రజక సంఘం అధ్యక్షుడు పెద్దపూర బ్రహ్మయ్యను ఘనంగా సన్మానించారు. తెలంగాణ గాడ్దే రజక యూత్ కమిటీ, గ్రేటర్ కమిటీ సభ్యులకు నియామకపత్రాలను అందజేశారు. రజక సంఘం నాయకులు, తలకొండ పల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశం, రంగారెడ్డి జిల్లా బీజేపీ నాయకులు ఆనంద్, మణివేలు, నాగిళ్ల జగన్, చంద్రశేఖర్, నిరంజన్, వెంకటేష్, కె.గణేష్, లక్ష్మణ్, పి.వెంకటేష్, గణేష్, తిరుపతయ్య, వెంకటయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'మట్టల ఆదివారం'


మూసారంబాగ్ బేతనీయ చర్చిలో గీతాలు ఆలపిస్తున్న పాస్టర్ రెవరెండ్ శామ్యేల్

మలక్‌పేట: నియోజకవర్గ పరిధిలోని పలు చర్చిలలో మట్టల ఆదివారం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మూసారంబాగ్ కేటీనగర్ బేతనీయ బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో పూలతో అలంకరించిన మట్టలు బైబిల్‌లోని లేఖనాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ పాటలు పాడుతూ చిన్నారులు పుర వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ శామ్యేల్‌బాబు బైరపోగు బైబిల్ వాక్యం బోధించి ప్రార్థనలు చేశారు. మలక్‌పేట రాక్ చర్చి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రదర్శన ఆస్మాన్‌ఘడ్, తిరుమల్ హిల్స్, బ్యాంక్ కాలనీ పరిసర ప్రాంతాలలో కొనసాగింది. సీనియర్ పాస్టర్ బిషప్ తిమోతి ప్రార్థనలు చేసి ర్యాలీ ప్రారంభించారు.


ఎన్టీఆర్‌నగర్‌లో మట్టల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

ఎన్టీఆర్‌నగర్‌లో...


దిల్‌సుఖ్‌నగర్: ఎన్టీఆర్‌నగర్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఒన్నాడి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఈస్టర్‌కి ముందు వచ్చే ఆదివారం మట్టల ఊరేగింపు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తామన్నారు. ఊరేగింపులో రమేష్‌కుమార్, డి.దిలీప్, ఎం.వినోద్, పాస్టర్‌లు జాన్, బ్రదర్ శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే: మల్‌రెడ్డి రాంరెడ్డి


కాంగ్రెస్‌లో చేరిన మహిళలతో మల్‌రెడ్డి రాంరెడ్డి

చంపాపేట: ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలను పాతరేసి కాంగ్రెస్ పార్టీకి అధికార పగ్గాలు అందించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం చంపాపేటలో జరిగిన సమావేశంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 40 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాంరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు స్వర్ణమాధవి, మెగిలిపువ్వ నారాయణ, కిషోర్‌గౌడ్, మల్లారపు శ్రీనివాస్ రావు, మతిన్ షరీఫ్, మాతంగి యాదగిరి, తోకటి కిరణ్, శివ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం


సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాలనీవాసులు

నాగోలు: డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 58, డీఎస్‌ఆర్ నగర్ కాలనీవాసులకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన నేపథ్యంలో స్థానిక కాలనీవాసులు ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ... చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సర్వే నెంబర్ 58 వాసులకు పట్టాల సమస్యను పరిష్కరించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తామంతా బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని రుణపడి ఉంటామని తెలిపారు. పట్టాలు వచ్చేందుకు సహకరించిన నాగోలు మాజీ కార్పొరేటర్ చెర్కు సంగీత ప్రశాంత్‌గౌడ్, సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీఆర్‌ఎస్ నాగోలు డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, మాజీ అధ్యక్షుడు సతీష్ యాదవ్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, డీఎస్‌ఆర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, కాలనీ నేతలు శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణ యాదవ్, కిషన్, నరేందర్, ఎల్లన్న, ప్రశాంత్,కిరణ్, శ్రీను, లక్ష్మయ్య, నారాయణమ్మ, విజయ, నాంచారమ్మ, పారిజాత, లక్ష్మి, రాము, రాజు యాదవ్, జైపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'స్వామి వివేకానంద ప్రభాత్' వార్షికోత్సవం



సాక్షి, సిటీబ్యూరో: మలక్‌పేటలోని సలీంనగర్ పార్కు వేదికగా స్వామి వివేకానంద ప్రభాత్ శాఖ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పూర్ణచంద్రరావు, అన్నదానం సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... హిందుత్వం ప్రపంచానికి రక్షణ అని, హిందుత్వం అంటే మతం కాదని అది జీవనవిధానం అని అన్నారు. వివేకానందుడు సూచించిన మార్గాన్నే ఆర్‌ఎస్‌ఎస్ ఆచరించి చూపుతోందన్నారు. భారతీయ విలువలు, సనాతన ధర్మ రక్షణ ప్రతి ఒక్క హిందువూ తమ బాధ్యతగా గుర్తించాలన్నారు.

బీజేపీని మరింత బలోపేతం చేయాలి

చంపాపేట: చంపాపేట డివిజన్‌లో బీజేపీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని చంపాపేట కార్పొరేటర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంగా మధుసూదన్‌రెడ్డి కోరారు. ఆదివారం స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కర్మన్‌ఘాట్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనేపల్లి శ్రీనివాస్‌తో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో ఎల్‌బీనగర్ గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు రాంపురం శ్రీనివాస్, కోయిలకొండ సందీప్, అంజి, సద్ది సందీప్‌రెడ్డి, దశరథగౌడ్, సుంకరి రమేష్‌గౌడ్, ముత్యాల వీరారెడ్డి, అవినాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి కృషి

చంపాపేట: చంపాపేట డివిజన్ మల్‌రెడ్డి రంగారెడ్డి కాలనీలో ప్రత్యేక నిధులతో కాలనీ సంక్షేమ సంఘ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నల్లా రఘుమారెడ్డి ఆధ్వర్యంలో కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలసి కాలనీ సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘ సభ్యులు భూపతిరెడ్డి, రాఘవేంద్రరావు, వెంకటేష్, కృష్ణయ్య, సత్తయ్య, రామ్‌నివాస్, నాయకులు ఉమామహేశ్వరావు, వసంతారెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తోరణాల తొలగింపుపై ఫిర్యాదు

మన్సూరాబాద్: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కాషాయ తోరణాల తొలగింపుపై బీజేపీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కామినేని ఆస్పత్రి పరిసరాల్లో ఏర్పాటు చేసిన కాషాయ తోరణాలను బీఆర్‌ఎస్ నాయకులు అధికారులపై ఒత్తిడి చేసి తొలగించారని ఆరోపిస్తూ బీజేపీ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్ నేతృత్వంలో బజరంగ్‌దళ్ నాయకులతో కలిసి ఆదివారం నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా రామేశ్వర్ మాట్లాడుతూ... ఈ నెల 6వ తేదీన హనుమాన్ జయంతి ఉందని, దాని తరువాత తొలగించుకోవాలని కోరినా జీహెచ్‌ఎంసీ సిబ్బంది తోరణాలను తొలగించారని ఆయన మండిపడ్డారు. అధికార బీఆర్‌ఎస్ నాయకుల నుంచి ఒత్తిడి ఉందని సిబ్బంది పేర్కొంటూ తొలగించారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ ఆత్మీయ సమ్మేళనం ఉందని కాషాయ జెండాలు, తోరణాలు తొలగించి గులాబీ జెండాలు, తోరణాలు కట్టారని మండిపడ్డారు. మన్సూరాబాద్ చౌరస్తాలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని సైతం బీఆర్‌ఎస్ నేతలు చించివేశారని, ఫ్లెక్సీలను చించే సంస్కృతి ఏంటని వారు ప్రశ్నించారు. కాషాయ తోరణాలు, జెండాలను తొలగించడంపై ఎల్‌బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ నాయకులు వినోద్, సంతోష్, నరేష్, గోపాల్‌శర్మ, విష్ణు, రోహిత్, మణి, బీజేపీ నేతలు విష్ణు, సాయి, కవితారెడ్డి, మాధవి పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడి మృతి



చంచల్‌గూడ: కుర్మగూడ ప్రాంతంలో గుర్తు తెలియని వృద్ధుడు(55) మరణించాడు. మాదన్నపేట ఎస్‌ఐ సాయికుమార్ సమాచారం మేరకు... కుర్మగూడ డివిజన్ ఎరుకల బస్తీ ప్రాంతంలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి ఒంటిపై తెల్ల షర్టు, నీలం రంగు ప్యాంటు ఉందని ఎస్‌ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్ఫూర్తిప్రదాత సర్వాయి పాపన్నగౌడ్


సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రామ్మోహన్‌గౌడ్

హస్తినాపురం: బడుగు బలహీనవర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతోపాటు తెలంగాణ ప్రాంతంలో 32 కోటలను జయించి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశ తొలి గొప్ప బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్నగౌడ్ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిప్రదాత అని బీఆర్‌ఎస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇంచార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా హస్తినాపురంలోని నందనవనం కాలనీలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, నందనవనంకాలనీ గౌడ సంఘం అధ్యక్షుడు జువ్వగాని రాజుగౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌గౌడ్ మాట్లాడుతూ... బహుజనులకు రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించుకుందామని సీఎం కేసీఆర్ ప్రకటించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ కృష్ణ, శ్రీశైలం, పండాల రాజశేఖర్‌గౌడ్, కపురా నాయక్, దర్గాశ్రీను, పనస యాదగిరిగౌడ్, విష్ణుగౌడ్, మేడి యాదయ్య, మల్లేష్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, బలరాం నాయక్, నకిరేకంటి గణేశ్‌గౌడ్, రాములు, శ్రీను, వెంకన్న, మొగిలికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే మహిళా మోర్చా లక్ష్యం


మాట్లాడుతున్న డాక్టర్ మమతారాణి

సైదాబాద్: తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా మహిళామోర్చా నాయకురాళ్లు కృషి చేయాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి కోరారు. ఆదివారం ఐఎస్‌సదన్ డివిజన్ సుబ్రమణ్యనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన బీజేపీ భాగ్యనగర్ జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సమావేశానికి ఆమె జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ మమతారాణితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి బూత్ కమిటీలో మహిళలు భాగస్వామ్యం కావాలని సూచించారు. అన్నివర్గాల సంక్షేమానికి ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళా మోర్చా నాయకురాళ్లు ఇంటింటికీ ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరేంద్రబాబు యాదవ్, మహిళామోర్చా నాయకురాళ్లు రేణుకా ముదిరాజ్, తులసి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

సైదాబాద్: వారందరూ ఇరవై ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న సహచర విద్యార్థులు. ఉన్నత చదువులు పూర్తి చేసుకొని వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. అందరూ ఆదివారం తాము పదవ తరగతి పూర్తి చేసుకున్న చంపాపేటలోని శ్రీత్రివేణి ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం పేరిట ఒకే వేదికపై సందడి చేశారు. రెండు దశాబ్దాల తరువాత చదువుకున్న చోటే ఒకరినొకరు కలుసుకొని ఉద్వేగాన్ని ఆపుకోలేక ఆలింగనం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆహ్లాదంగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జిట్టా సురేందర్‌రెడ్డి, డైరెక్టర్ కె.గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు కౌసల్య, విజయలక్ష్మి, శోభారాణి, గోపీనాథ్, ఈశ్వర్, మహేశ్వరాచారి, సుధాకర్, లక్ష్మణాచారి, పూర్వ విద్యార్థులు సురేందర్‌రెడ్డి, అరుణ్ కాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న శ్రీత్రివేణి పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం


పనామా చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సామ రంగారెడ్డి

వనస్థలిపురం: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని, చలివేంద్రాల ఏర్పాటుకు దాతలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ముందుకు రావాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా (అర్బన్) అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. వనస్థలిపురం పనామా చౌరస్తాలోని బస్టాప్ వద్ద యలమంచిలి భానుప్రసాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. యలమంచిలి భానుప్రసాద్, నూతి శ్రీనివాస్, బాలాజీనాథ్, యు.వి.ఎస్.బాబు, గోవర్ధన్, వెంకటరెడ్డి, విజయ్ కుమార్, నరసింహారావు, రాజేశ్వర్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, రవిశంకర్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

సహారాస్టేట్స్ కాలనీలో...

మన్సూరాబాద్: వివేకానంద మార్గ్ సహారాస్టేట్స్ కాలనీ ప్రధాన గేట్ వద్ద సహారాస్టేట్స్‌కాలనీ మెయింటెనెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సహారా సీనియర్ సిటిజన్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆదివారం ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్, జ్ఞానేశ్వర్‌రావు, సయ్యద్‌జానీ, గంగదాసు కృష్ణారెడ్డి, జగత్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, శీనయ్య, వెంకటాద్రి, పెంటయ్య, రాఘవేందర్, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.